# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 10 జనవరి, 2025 | పేజీలు : 6




వివరాలు మెయిన్‌లో

ప్రజాపక్షం క్యాలెండర్ ఆవిష్కరణ



## గ్రామీణ వంటలు ఆరోగ్యదాయకం

**ప్రజాపక్షం/హాలియా:** ఆధునిక జీవన విధానంలో గ్రామీణ వంటలకు ప్రాధాన్యం ఇవ్వడం ఆరోగ్య దాయకం అని నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. గురువారం హాలియా పట్టణంలోని సాగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు ప్రీమియం పచ్చళ్ళు కంపెనీనీ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వాళ్ళ కోసం తెలుగు వంటకాలను చేరవేసేందుకు రైతు ప్రీమియం పచ్చళ్ళ కంపెనీ ఏర్పాటు చేయడం హర్షినీయమని తెలిపారు. ఇది కంపెనీ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఆయా దేశాల్లో తెలుగు వారందరికీ ఎక్స్ పోర్ట్ చేసే అవకాశం ఉందన్నారు. ఇటువంటి ప్రయత్నానికి ప్రతి ఒక్కరు సహకరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్యక్రమంలో రైతు ప్రీమియం పచ్చళ్ళు కంపెనీ యజమాని నెర్మటి వెంకటరెడ్డి ,జిల్లా కాంగ్రెస్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, సాగర్ ప్రసాద్, నందికొండ రామేశ్వరి, గౌని రాజా రమేష్ యాదవ్, రాజేందర్ రెడ్డి, పాండు నాయక్, చల్లా మట్టారెడ్డి, నకిరేకంటి సైదులు, పొదిల కృష్ణ, మాజహర్ ,హుస్సేన్ , బాబుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తాం

### ప్రతి గ్రామానికి, తండాకు రోడ్లు
### ఎంపి రఘువీర్‌రెడ్డి, ఎంఎల్‌ఏ బాలునాయక్





**ప్రజాపక్షం/చందంపేట :** ఉమ్మడి చందం పేట మండలం డిండి పిడబ్ల్యూడి రోడ్డు నుండి వీరన్నగూడెం వరకు రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన, తిమ్మాపురం నుండి షాకెల్లి వరకు రోడ్డు నిర్మాణ పనులు, నేరేడు గొమ్ము మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనుల శంకు స్థాపన కార్యక్రమంలో భాగంగా గురువారం ముఖ్య అతిథులుగా నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్‌రెడ్డితో కలిసి దేవ రకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్‌లు పాల్గొని శంకుస్థాన పనులను ప్రారంభిం చారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఏ బాలునా యక్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి నిధులను మంజూరు చేయించి, పనులను చేపడుతున్నట్లు తెలి పారు. రోడ్డు పనులను నాణ్యతతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధి కారులకు ఎంపి రఘువీర్‌రెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని, గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణ పనులు మెరుగుపడుతున్నాయని, గ్రామాల అభివృద్ధి కోసం సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు ప్రత్యేక చొరవ తీసుకోవడం అభినందనీయం అని అన్నారు. ఈకార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటి చైర్మన్ నాయిని జమునమా ధవరెడ్డి, పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు బద్యానాయక్, కృష్ణయ్య, పిఏసిఎస్ చైర్మన్ శ్రీశైలం, డా. వేణుధర్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్, హరికృష్ణ, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాంసింగ్, మాజీ జెడ్పిటిసి బుజ్జి, మాజీ ఎంపిపిలు సర్వయ్య, గోవింద్, మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు మన్మథరెడ్డి, యుగేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బాలాజీ, మల్లారెడ్డి, అనంతగిరి, శంకర్‌రావు, రేమష్, మాజీ ఎంపిటిసిలు మల్లయ్య,చంద్రశేఖర్, వెంకటయ్య, మోతిలాల్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులురాలు రాజ్యలక్ష్మి , మండల యూత్ అధ్యక్షులు సాయి, సాధిక్, తిరుపతి, నరేం దర్, కరుణాకర్, పాండు, వెంకటయ్య, అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో చెలరేగిన దొంగలు

తాళాలు వేసిన ఇండ్లను టార్గెట్ చేసిన దొంగలు


సిసి కెమెరాలలో కనపడకుండా జాగ్రత్తపడ్డ దొంగలు...



**ప్రజాపక్షం /మునుగోడు:** మండలంలో తాళాలు వేసిన ఇండ్లను దొంగలు టార్గెట్ చేసి ఒకేసారి నాలుగు ఇండ్లలో చోరీ చేసి ఒక బైక్ ను ఎత్తుకెళ్లి బీభత్సం సృష్టించారు. ఒకేసారి నాలుగిండ్లలో దొంగతనాలు జరగడంతో మునుగోడు ప్రజలు ఒక్కసారిగా కంగుతున్నారు పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మునుగోడు మరియు వద్దెరిగూడెం గ్రామలలో బుధవారం రాత్రి సమయములో గుర్తు తెలియని దొంగలు తాళాలు వేసి ఉన్న నాలుగు ఇండ్ల యొక్క ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి ఇండ్లల్లో ఉన్న బంగారు మరియు తరువాయి 5లో

# నూతన విద్యా కోర్సులకు శ్రీకారం

### విద్యార్థులకు మెరుగైన సేవలకు నిలయం
### నూతన ఉత్తేజంతో ఎంజి యూనివర్సిటీ ముందడుగు
### :వైస్ ఛాన్సలర్ ప్రొ.ఖాజా అల్తాఫ్ హుస్సేన్



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ సమగ్ర అభివృద్ధి కై ప్రణాళికలు సిద్ధపరచినట్లు ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్ట మొదటిసారి నిర్వహించిన విలేకరుల సమా వేశంలో తన రెండున్నర నెలల అనుభవాలు అభివృద్ధి ప్రణాళికలను మీడియాతో పంచుకున్నారు. గతంలో ఇక్కడ ఉపకుల పతిగా సేవలందించిన అనుభవంతో పాటు, తదనంతరం జరిగిన అభివృద్ధిని ప్రస్తుత స్థితిగతులను అధ్యయనం చేయడం జరిగిం దని, వాటి ప్రాతిపదికన నూతన ప్రణాళికలను సిద్ధపరచినట్లు వివరించారు. విద్యా ప్రణాళికలు ( అకడమీక్ డెవలప్మెంట్ ) యూనివర్సిటీ పని వేళలు 10 గంటల నుండి ఐదు గంటల వరకు నిర్ణయం.75 శాతం హాజరు తప్పనిసరి చేయడంతో పాటు డి టెన్షన్ విధానాన్ని సైతం ప్రవేశపెట్టను న్నట్లు తెలిపారు. ఈ ఏడాది విశ్వవిద్యాలయం నుండి మొత్తం 260 కోట్ల రూపాయల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో వాటిని పొందుకొని సద్వినియోగ పరచనున్నట్లు వివరించారు. ఎంజీయు లో వసతి గృహాల మెస్ నిర్వహణ పూర్తిగా విద్యార్థుల భాగస్వామ్యంతో నిర్వహించడం జరుగుతుందని, ప్రతి నెల ఒక విభాగం నుండి సెక్రటరీని ప్రజాస్వామిక పద్ధతుల్లో ఎన్నుకుంటారని తెలిపారు. విశ్వవిద్యాలయంలో కొందరు విద్యార్థుల విపరీత చర్యల ద్వారా దురదృష్టకర సంఘటనలు జరుగుతున్న దృశ్య ఫేస్ రికగ్నిషన్ హాజరును ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఈమధ్య మీడియాలో వచ్చిన వార్తల్లో నిజం లేదని సంఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆకస్మిక తనిఖీ



**ప్రజా పక్షం/మర్రిగూడ :** మొదటి సారి ప్రసవం అయిన కేసుల విషయంలో ప్రసవం తర్వాత కూడా వైద్యులు వారిని పరీక్షిస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి డాక్టర్లకు సూచించారు. గురువారం ఆమె మర్రిగూడ 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి ఔట్ పేషెంట్ల వివరాలు, స్టాఫ్ వివరాలు, మందులు ,ఆస్పత్రి ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు తదితర అంశాలను పరిశీలించారు. ఆస్పత్రిలో నిర్వహిస్తున్న ప్రసవాలు, ఇమ్యునైజేషన్ వంటి వాటిపై అడిగి తెలుసుకున్నారు.కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో తగినంత మంది డాక్టర్లు, సిబ్బంది లేనందున ఇబ్బందిగా ఉందని ఆసుపత్రి సూపరింటెండెంట్ జిల్లా కలెక్టర్ దృష్టి తీసుకు తరువాయి 5లో

## గ్రామాలను అభివృద్ధి చేస్తా

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



వివరాలు మెయిన్‌లో

## జనరల్ హాస్పటల్ ఆకస్మిక తనిఖీ



వివరాలు మెయిన్‌లో

## ఘనంగా గండూరి ప్రకాష్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త గండూరి ప్రకాష్ జన్మదిన వేడుకలను గురువారం జిల్లా కేంద్రంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. జిల్లా జనరల్ ఆసు పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి ఆయన నివాసంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గండూరి ప్రకాష్ నిత్యం ప్రజాసేవలో ఉంటూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చక్ర హరి నాగరాజు, రాచకొండ కృష్ణ, మోత్కురి సందీప్, గుడిసే రాజేష్ పాల్గొన్నారు.

## 23,24 తేదీల్లో ప్రజా సాంస్కృతిక సంబరాలు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ఈనెల 23,24 తేదీల్లో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజా నాట్య మండలి ప్రజా సాంస్కృతిక సంబరాలను జయప్రదం చేయాలని ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకన్న పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ నాల్గొవ రాష్ట్ర మహాసభల సందర్భంగా సంగారెడ్డిలో జరిగే ప్రజా సంస్కృతిక సంబురాల్లో ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో కళారూపాలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ప్రదర్శనకు వెళ్లే కళాకారులకు ప్రత్యేక బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి రాంబాబు, మామిడి నాగ సైదులు, పఠాన్ మహబూబలి, సతీష్, భిమన్న, సాయికుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆలేరు ఎంఎల్ఏ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య నివాసంలో గురువారం నూతన సంవత్సర 2025 క్యాలెండర్‌ను ఎంఎల్ఏ బీర్ల అయిలయ్య చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగ ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్స రంలో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆనందాల నడుమ మెలగాలని కోరుకున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి ఒక్కరు సిద్దంగా ఉండాలలని, నియోజకవర్గం మొత్తం స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏలూరు రాంరెడ్డి, టౌన్ అధ్యక్షులు అనపర్తి యాదగిరి, నాయకులు వెంకన్న, భాస్కర్, రమేష్, శ్రీను, సాయి, ప్రశాంత్, మల్లేష్, పాల్గొన్నారు.

# ఉప్పల కాంతారెడ్డి వ్యక్తికాదు..శక్తి



ముల్కలపల్లి రాములు

**ప్రజాపక్షం/కోదాడ:** కమ్యూనిస్టు ఉద్యమంలో అలుపెరగని పోరాట యోధుడుగా ప్రజల మన్నలను పొందిన కామ్రేడ్ ఉప్పుల కాంతారెడ్డి వ్యక్తి కాదు ఒక శక్తి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముల్కలపల్లి రాములు కొనియాడారు. గురువారం కోదాడ పట్టణంలోని సుందరయ్య భవన్‌లో ఉప్పుల కాంతారెడ్డి ద్వితీయ వర్ధంతి సభ సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధరైతాంగ పోరాటం, మునగాల జమీందారి వ్యతిరేక పోరాటం ఆ పోరాటంలో ఉద్భవించిన వ్యక్తి కామ్రెడ్ కాంతారెడ్డి అని అన్నారు. ఏడు దశాబ్దాల పాటు అలుపెరగని పోరాటం ఎదురుగా పేద ప్రజలకు సేవ చేశారని అన్నారు. అలాంటి మహానుభావుల ఆశయ సాధన కోసం మనందరం కలిసి పనిచేయాలన్నారు. పాలకవర్గాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి ఉద్యమాలు నిర్వహించడమే ఉప్పుల కాంతారెడ్డికి నిజమైన నివాళి అని అన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు, ఎస్.భాస్కర్‌రావు, డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, సీపీఎం నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బెల్లంకొండ సత్యనారాయణ, ఎస్‌కె సైదా, జుట్టుకొండ బసవయ్య, దేవరం వెంకటరెడ్డి, రాపోలు సూర్యనారాయణ, ప్రముఖ న్యాయవాదులు రంగారావు, ఉయ్యాల నర్సయ్య, నలిని, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షుల ఎంపిక



**ప్రజాపక్షం/సూర్యాపేట:** జిల్లాలోని పలు మండలాలకు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులను ఎంపిక చేసినట్లు పార్టీ జిల్లా ఎన్నికల అధికారి నాగూరావ్ నామాజీ ప్రకటించారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ పట్టణ అధ్యక్షులుగా అంబల్లా నరేష్, రూరల్ అధ్యక్షు లుగా గంగసాని నరప్ప రెడ్డి, నేరేడుచర్ల టౌన్ కోణతం నాగిరెడ్డి, గరిడేపల్లి మండల అధ్యక్షులుగా కుక్కడపు వెంకటేశ్వరరావు, చింతలపాలెం పత్తిపాటి విజయ, మేళ్ళచెరువు గుండెబోయిన వీరబాబు, కోదాడ పట్టణ అధ్యక్షులుగా గోడిసే లక్ష్మణ్, తిరుమలగిరి పట్టణ అధ్యక్షులుగా మేకల శ్రీనివాస్ రెడ్డి, తిరుమలగిరి రూరల్ అధ్యక్షులుగా వెల్పుల బంగారాజు, మోత్కూరు పట్టణ అధ్యక్షులుగా చాడ మంజుల, మోత్కూర్ రూరల్ గూడే మధుసూదన్, జాజిరెడ్డిగూడెం బొడ్డు వీరేందర్, తుంగతుర్తి నారాయణదాసు నాగరాజు, మద్దిరాల వడ్డాణం కిరణ్, నూతనకల్ బొల్క కొమురయ్య, శాలిగౌరారం తోట వినోద్, నాగారం మండల అధ్యక్షుడిగా కుంభం కర్ణాకర్‌ను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి అక్కిరాజు యశ్వంత్, చల్లమల్ల నరసింహ, జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యారెడ్డి, నాయకులు కర్నాటి కిషన్ పాల్గొన్నారు.

## ఫాతిమా జయంతి వేడుకల నిర్వహణ పట్ల హర్షం




మండల విద్యాధికారి సలీంషరిఫ్

**ప్రజాపక్షం/కోదాడ:** ఆధునిక భారత తొలి ముస్లీం ఉపాధ్యాయురాలు పాతిమా షేక్ జన్మదిన జనవరి 9న తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాలల్లో, కళాశాలల్లో ఆ చదువుల తల్లిని స్మరణలో జన్మదినోత్సవం జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమని కోదాడ మండల విద్యాధికారి సలీంషరిఫ్ అన్నారు. గురువారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో పాతిమా చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ అభ్యున్నతికి మహిళ చైతన్యానికి విద్య గొప్ప సాధన అని అన్నారు. సుమారు 150 సంవత్సరాల క్రితం మహత్మ జ్యోతిరావు పూలే ఆయన సతీమణి సావిత్రిబాయి పూలేలతో కలిసి విద్యకు దూరంగా ఉంచబడిన బడుగు, బలహీన వర్గాలలో ప్రధానంగా బాలికలకు చదువు కోసం పాతిమా అవిశ్రాంతగా కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మార్కేండేయ, పాఠశాల ఉపాధ్యా యులు ఖాజామియా తదితరులు పాల్గొన్నారు.

## చండూరు మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్‌కు నూతన కమిటీ

* అధ్యక్షుడుగా కొత్త ఆంజనేయులు గౌడ్
* ప్రధాన కార్యదర్శిగా వర్కాల కిరణ్ కుమార్



**ప్రజాపక్షం/చండూరుః** నల్లగొండ జిల్లా చండూరు మండలం ఫోటో ఆండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సమావేశం గురువారం చండూరులోని భరత్ చంద్ర గార్డెన్‌లో నిర్వహించారు. అనంతరం అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ నూతన అధ్యక్షుడుగా కొత్త ఆంజనేయులు గౌడ్ , ప్ర ధాన కార్యదర్శిగా వర్కాల కిరణ్ ను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోశాధికారిగా తుమ్మల ఆంజనేయులు, కుటంబ భరోసా ఇంచార్జీగా నల్ల స్వామిగౌడ్ తో పాటు మరికొంత మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి , కౌన్సిలర్ తోకల వెంకన్న, ఫోటో ఆండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పసుపులేటి కృష్ణ, పుట్ట మోహన్‌రెడ్డి, పున్న రామకృష్ణ, ముషం లక్ష్మణ్ , నక్క జానయ్య, గుమ్మడవెల్లి శ్రీను, అవురోజు మల్లేశం , మొగుదాల వెంకటేశం గౌడ్, నాగరాజు, గంగాధర్, అజంతా చారి, యాదయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకాదశి ఏర్పాట్ల పరిశీలన



**ప్రజాపక్షం/మునగాల:** మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై ఉన్న స్వయంభుగా వెలసిన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా దర్శనం కోసం స్వామి వారిని దర్శించుకునేందుకు భారీగా భక్తులు వస్తున్నందున పెద్ద మొత్తంలో భారీ కేడ్లను ఏర్పాట్లను, క్యూలైన్ ను పరిశీలించారు. నేడు జరిగే ముక్కోటి ఏకాదశికి బందోబస్తుగా మునగాల, నడిగూడెం, మోతె ఎస్ఐలు, సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఆయన వెంట దేవాలయ కమిటి చైర్మన్ పొలిశెట్టి శ్రీనివాసరావు, ఆలయ ఇవో సత్యనారాయణ, అర్చకులు కందాల శ్రీనివాసచార్యులు, ఎఎస్ఐ శ్రీనివాసరెడ్డి, కానిస్టేబుల్ లక్ష్మణ్, పొలిశెట్టి యాదగిరిలున్నారు.

## యువతలో క్రీడా స్ఫూర్తిని నింపడం అభినందనీయం

ఎంఎల్ఏ వేనేపల్లి చందర్‌రావు



**ప్రజాపక్షం/కోదాడ:** యువతలో క్రీడా స్పూర్తిని నింపడం అభినందనీయమని, యువకుడు కత్రం శ్రీకాంత్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని మాజీ ఎంఎల్ఏ వేనేపల్లి చందర్‌రావు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని కట్టకొమ్ముగూడెం బైపాస్ రోడ్డులో గల మైదానంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను కోదాడ డిఎస్పీ శ్రీధర్‌రెడ్డితో కలిసి పాల్గొని ప్రారంభించారు. యువత విద్యతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలు ఆదిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి డెలికేట్ చింతకుంట్ల లక్ష్మినారాయణరెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, కందుల కోటేశ్వరరావు, కత్రం కిరణ్‌కుమార్‌రెడ్డి, పార సీతయ్య, ఏర్నేనిబాబు, పైడిమర్రి సత్యబాబు, ముత్తవరపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్మశాన వాటిక సమస్యకు పరిష్కారం



**ప్రజాపక్షం/మునగాల:** గత ఐదేళ్లుగా కంపచెట్లతో పూడుకుపోయిన మాదిగల శ్మశాన వాటికను గత వారం రోజుల క్రితం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మునగాల ఎంపీడీవో రమేష్ దీన్‌దయాల్, పంచాయతీ కార్యదర్శి శ్వేతకు వివరించడంతో స్పందించిన వారు గ్రామ పంచాయతీ నిధులతో శ్మశాన వాటిక పనులను పూర్తి చేసి సమస్యను పరిష్కరించినట్లు మునగాల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గుడపాటి కనకయ్య మాదిగ తెలిపారు. గురువారం కంపచెట్లను తొలగించిన మాదిగల శ్మశాన వాటికను పంచాయతీ కార్యదర్శి శ్వేతతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సమర్థమైన అధికారులుంటే ప్రజల సమస్యలు వెనువెంటనే పరిష్కారం అవుతాయన్నారు. మొలుగూరి వెంకటేశ్వర్లు, గుడిపాటి పెద్ద కనకయ్యలున్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం



**ప్రజాపక్షం/గుండాల:** మోత్కుర్ మార్కెట్ కమిటి చైర్మన్‌గా నియమితులైన నూనముంతల విమల వెంకటేశ్వర్లును గురువారం ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో గుండాల గ్రామ కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు అనపర్తి యాదగిరి, వెంకన్న, భాస్కర్, రమేష్, యూత్ అధ్యక్షులు ప్రశాంత్, మల్లేష్, ఐలయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సంఘాలు ఆర్థిక పరిపుష్టి సాధించాలి

ఎంపి రఘువీర్

**ప్రజాపక్షం/ హాలియా:** చేనేత సహకార సంఘాలు ఆర్థిక పరిపుష్టి సాధించాలని నల్లగొండ ఎంపి కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. గురువారం హాలియాలో చేనేత సహకార సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత సహకార సంఘాలకు తమ ప్రభుత్వం ఆర్థిక చేయూత అందిస్తుందని చెప్పారు. చేనేత కార్మికుల కోసం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, మలిగిరెడ్డి లింగారెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, వెంపటి శ్రీనివాస్, గౌని రాజా రమేష్ యాదవ్, సాగర్ ప్రసాద్, చేనేత సహకార సంఘం నాయకులు గడ్డం రమణయ్య, నామని సుధాకర్ కొంగరి రవి, హరిబాబు, పలువురు చేనేత సహకార సంఘం నాయకులు పాల్గొన్నారు.



## గ్రామీణ వంటలు ఆరోగ్య దాయకం



ఆధునిక జీవన విధానంలో గ్రామీణ వంటలకు ప్రాధాన్యం ఇవ్వడం ఆరోగ్యదాయకం అని నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. గురువారం హాలియా పట్టణంలోని సాగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు ప్రీమియం పచ్చళ్ళు కంపెనీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వాళ్ళ కోసం తెలుగు వంటకాలను చేరవేసేందుకు రైతు ప్రీమియం పచ్చళ్ళ కంపెనీ ఏర్పాటు చేయడం హర్షనీయమని తెలిపారు. ఇది కంపెనీ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఆయా దేశాల్లో తెలుగు వారందరికీ ఎక్స్‌పోర్ట్ చేసే అవకాశం ఉందన్నారు. ఇటువంటి ప్రయత్నానికి ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్యక్రమంలో రైతు ప్రీమియం పచ్చళ్ళు కంపెనీ యజమాని నెర్మటి వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, సాగర్ ప్రసాద్, నందికొండ రామేశ్వరి, గౌని రాజా రమేష్ యాదవ్, రాజేందర్ రెడ్డి, పాండు నాయక్, చల్లా మట్టారెడ్డి, నకిరేకంటి సైదులు, పొదిల కృష్ణ, మాజహర్, హుస్సేన్, బాబుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యానికి వ్యాయామం తప్పనిసరి : ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** ఆరోగ్యానికి వ్యాయామం తప్పనిసరని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం నార్కెట్‌పల్లి పట్టణంలోని అమ్మనబోలు రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మహాదేవన్ జిమ్ ను ప్రారంభించారు. అనంతరం యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసి, కాసేపు జిమ్ పరికారలతో వ్యాయామం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య గౌడ్, మాజీ జడ్పీటిసి దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, పట్టణ అధ్యక్షులు భరత్ గౌడ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బింగి మహేష్, ఇదుకుళ్ళ సంపత్, గడ్డం పశుపతి, పి ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఎస్.కే.సమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

**ప్రజాపక్షం/మర్రిగూడ :** మండలంలోని ఖుదా బాక్స్ పెల్లి గ్రామ పంచాయతీకి చెందిన జూనియర్ గ్రామపంచాయతీ కార్యదర్శి నక్క పార్వతి కారణం లేకుండా సెలవు పెట్టి గ్రామపంచాయతీ చార్జ్ ఇవ్వనందున నల్లగొండ జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసినట్లు గురువారం ఎంపిడిఓ మున్నయ్య తెలిపారు.



## ఈనెల 14 నుంచి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

నల్లగొండ మండలం చిన్న సూరారం గ్రామంలో కెవిఆర్ యూత్ ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు. గురువారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి వంగూరి లక్ష్మయ్యలు కబడ్డీ పోటీలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కబడ్డీ పోటీలలో గెలుపొందిన విజేత జట్టుకు మొదటి బహుమతి రూ.25,000, ద్వితీయ బహుమతి రూ.12,000, తృతీయ బహుమతి రూ.7,000 అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న సూరారం గ్రామ మాజీ సర్పంచ్ సంకు ధనలక్ష్మి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కెవిఆర్ సతీష్ తో పాటు సైదులు, సచిన్, గోయల్ నాని పాల్గొన్నారు.



## 'ప్రజాపక్షం' క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/వేములపల్లి :** ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిష్పక్షపాతంగా నిత్యం ప్రజల కోసం అక్షరాన్ని ఆయుధంగా చేసుకుని, ప్రభుత్వానికి ప్రజలకు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న పత్రిక ప్రజాపక్షం అని డిప్యూటీ తహసీల్దార్ కోటేశ్వరి అన్నారు. ప్రజాపక్షం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ స్పందన, సిపిఐ నాయకులు, పుట్టల కృష్ణ, ప్రజాపక్షం విలేకరి పుట్టల నాగయ్య, విజయ్ కిరణ్ పవన్ పాల్గొన్నారు.

# మానవ తప్పిదాలవల్లే రోడ్డు ప్రమాదాలు

డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ డాక్టర్ వాణి




**ప్రజాపక్షం/ నల్లగొండ :** మానవ తప్పిదాల వల్లనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాల నివారణకై పాటుపడాలని డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ డాక్టర్ వాణి పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కల్పించేందుకు గురువారం పట్టణంలోని డైట్ కళాశాల విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రోడ్డు ప్రమాదాల నివారణను దృష్టిలో ఉంచుకొని వాటికి సంబంధించిన ముగ్గులను వేసి పలువురిని అలరింపజేశారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ డాక్టర్ వాణి మాట్లాడుతూ మోటార్ సైకిల్‌పై ప్రయాణం చేసేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే ద్విచక్ర వాహనాలను నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ఇద్దరూ హెల్మెట్ ధరించడం ఉత్తమమని, లేని ఎడల దేశంలో జరుగుతున్న వేలాది మరణాలకు హెల్మెట్ లేకపోవడమే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ లావణ్య, ఎఎంవిఐలు స్వప్న, సోనిప్రియ, సాయి కృష్ణ, చిరంజీవి, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యా కోర్సులకు శ్రీకారం

వైస్ చాన్సలర్ ప్రొ.ఖాజా అల్తాఫ్ హుస్సేన్

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధపరచినట్లు ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటిసారి నిర్వహించిన విలేకరుల సమావేశంలో తన రెండున్నర నెలల అనుభవాలు అభివృద్ధి ప్రణాళికలను మీడియాతో పంచుకున్నారు. గతంలో ఇక్కడ ఉపకులపతిగా సేవలందించిన అనుభవంతో పాటు, తదనంతరం జరిగిన అభివృద్ధిని ప్రస్తుత స్థితిగతులను అధ్యయనం చేయడం జరిగిందని, వాటి ప్రాతిపదికన నూతన ప్రణాళికలను సిద్ధపరచినట్లు వివరించారు.
ఈమధ్య మీడియాలో వచ్చిన వార్తల్లో నిజం లేదని సంఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

# విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

**ప్రజాపక్షం/హాలియా :** విద్యార్థులు చిన్నతనం నుంచే ఉన్నత లక్ష్యాలతో చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హైదరాబాద్ డిప్యూటీ కలెక్టర్ రాములు అన్నారు. గురువారం హాలియాలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థి అయిన రాములు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తను ఈ స్థాయికి ఎదగడానికి ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కీర్తిశేషులు రామానుజాచార్యులు ఎంతగానో తనని ప్రోత్సహించి చదువులో చేయూతనిచ్చారని తెలిపారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో చదువును ప్రారంభించాలని, దానికనుగుణంగా కష్టపడి చదివితే ఎంతటి శిఖరాన్నైనా అధిరోహించగలమని చెప్పారు. ఉపాధ్యాయులు చెప్పే ప్రతి విషయాన్ని విద్యార్థులు జాగ్రత్తగా గ్రహించి సాధన చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ గుండా కృష్ణమూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## మునుగోడులో చెలరేగిన దొంగలు!

తాళాలు వేసిన ఇండ్లు టార్గెట్

**ప్రజాపక్షం/మునుగోడు :** మండలంలో తాళాలు వేసిన ఇండ్లను దొంగలు టార్గెట్ చేసి ఒకేసారి నాలుగు ఇండ్లలో చోరీ చేసి ఒక బైక్‌ను ఎత్తుకెళ్లి బీభత్సం సృష్టించారు. ఒకేసారి నాలుగిండ్లలో దొంగతనాలు జరగడంతో మునుగోడు ప్రజలు ఒక్కసారిగా కంగుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని మునుగోడు, వడ్డెరిగూడెం గ్రామాలలో బుధవారం రాత్రి సమయంలో గుర్తుతెలియని దొంగలు తాళాలు వేసి ఉన్న నాలుగు ఇండ్ల ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి ఇండ్లల్లో ఉన్న బంగారం, వెండి, కొంత నగదును, ఆరు బయట ఉన్న ఒక ద్విచక్ర వాహనాన్ని దొంగలు ఎత్తుకెళ్లారు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న నల్గొండ డిఎస్‌పి శివరాంరెడ్డి చండూర్ సిఐ ఎ.వెంకటయ్య ఆధ్వర్యంలో దొంగతనాలు జరిగిన ఇండ్లను పోలీసులు క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో వివరాలను సేకరించారు. దాంతోపాటు సిసి కెమెరా ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నారు. నల్గొండ డిఎస్పీ శివరామిరెడ్డి ఆధ్వర్యంలో దొంగలను పట్టుకుని, పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి దొంగల కోసం గాలిస్తున్నట్లు మునుగోడు ఎస్సై ఇరుగు రవి తెలిపారు.

## పన్ను వసూళ్లను 100శాతం పూర్తిచేయాలి

జిల్లా పంచాయతీ అధికారి వెంకటయ్య

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ :** మిర్యాలగూడ నియోజకవర్గంలోని ప్రతి ఇంటి యజమానికి డిమాండ్ నోటీసు అందించి పన్ను వసూళ్లను ఫిబ్రవరి వరకు వందశాతం పూర్తిచేయాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటయ్య అన్నారు. గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఆయా మండలాల పంచాయతీ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, హాస్టళ్లలో శుభ్రపరిచే కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ ద్వారా వాటికి నీటి వసతి కల్పించాలన్నారు. డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, ఎంపిడిఒ శేషగిరి శర్మ, యం.రమేష్, మోహిని, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



## 12న జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహావిష్కరణ

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఈనెల 12 భువనగిరి పట్టణ కేంద్రంలో జరిగే మలిదశ ఉద్యమ నాయకుడు, భువనగిరి ముద్దుబిడ్డ స్వర్గీయ జిట్టా బాలకృష్ణ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ హాజరు కావాలని, వారి అభిమానులు పిలుపునిస్తూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిబ్లక్‌పల్లి మాజీ సర్పంచ్ చిన్న లచ్చి లింగస్వామి, దుర్గం జంగయ్య యాదవ్, జిట్టన్న అభిమానులు మైసగొని వెంకటేష్, ముద్దం సత్యం యాదవ్, బాలం రామకృష్ణ, చేరాల నిఖిల్, బాలమైసి నవీన్‌కుమార్, కుమార్, చందు పాల్గొన్నారు.



## ఫర్టిలైజర్ షాప్స్‌తనిఖీ చేసిన ఎడిఎ

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలంలోని ఫర్టిలైజర్ షాపులను గురువారం ఎడిఎ పద్మావతి తనిఖీ చేశారు. బొడ్డగూడెం గ్రామంలో సమ్మెట మల్లయ్య వరి పొలంను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటి వరకు మండలంలో 5100 ఎకరాల్లో వరిపంట వేసినట్లు అంచనా వేశారు. ఈ సందర్భంగా ఎడిఎ పద్మావతి రైతులతో మాట్లాడుతూ ముదురు నారును నాట్లువేసేటప్పుడు నారు కొనలను తుంచి నాటు వేసినట్లు అయితే కాండం తొలుచు పురుగు ఉధృతి తగ్గించవచ్చు, పిలకల శాతం అధికంగా ఉంటుందని, పొలం దమ్ముచేసే సమయంలో కరిగట్టులో డిఎపి వేస్తూ, యూరియా మూడు నాలుగు దఫాలుగా తక్కువ మోతాదులో సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఒ పాండురంగాచారి, ఎఇఒ అక్షర, దయాకర్, రైతులు మల్లయ్య, వెంకన్న, లింగారెడ్డి పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండలంలోని గ్రామాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో గురువారం పోచంపల్లి ఎంపిడిఒ భాస్కర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు నెలల నుండి మూడు నెలల వరకు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని కార్మికులకు వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడుతూ కుటుంబాలను పోషించలేని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే మల్టీపర్పస్ పేరు విధానంతో కార్మికులతో రూ.8500 ఇచ్చి ప్రభుత్వం శ్రమను దోచుకుంటుందని అన్నారు. వెంటనే గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించి, వారికి కనీస వేతనాలతో పాటు ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలను కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మంచాల మధు, గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు బాబు, స్వామి, శంకర్, సలీం, జయమ్మ, శారద, స్వామి తదితరులు పాల్గొన్నారు.

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని
# కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధులకు హాజరు కాని డాక్టర్ శ్రీహర్షకి, ల్యాబ్ టెక్నీషియన్ మమత, సుమతి ఎంఎల్‌హెచ్‌పిలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పని హెచ్చరించారు. ఈ సందర్భంగా సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించి, ఎంత మంది సిబ్బంది విధులకు హాజరయ్యారు, ఎంతమంది సిబ్బంది ఆబ్సెంట్ అయ్యారని ఆరా తీశారు. అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలన్నారు. హాస్పిటల్‌లో ఉన్న ల్యాబ్‌ను పరిశీలించారు. ఒపి రిజిస్టర్‌ను పరిశీలించి, ప్రతి రోజూ ఎంతమంది పేషెంట్లు ఆస్పత్రికి వస్తున్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా ఏఏ పేషెంట్లు వస్తున్నారని కలెక్టర్ అడగగా, జలుబు, దగ్గు వచ్చినవారు వస్తున్నారని మెడికల్ ఆఫీసర్ తెలిపారు. మందుల స్టాక్ గురించి అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత లేకుండా చూడాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు. ఆసుపత్రిలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని ఆరా తీశారు. గర్భిణీలు డెలివరీ కోసం ప్రైవేట్ హాస్పటల్‌కు ఎందుకు వెళ్తున్నారని పేషెంట్ కుటుంబ సభ్యులకు కలెక్టర్ ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారు .

ఆసుపత్రిలో ఉన్నవార్డులను కలెక్టర్ పరిశీలించారు. హాస్పటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన సేవలు అందించాలని ఆసుపత్రి నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సుమలత, సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రాజెక్ట్ కెనాల్ ద్వారా..
# నీటి విడుదల హాస్యాస్పదం

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** కాళేశ్వరం ప్రాజెక్టు దండగ ప్రాజెక్టు అని అబద్ధపు మాయమాటలు చెప్పి గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు అదే కాళేశ్వరం ప్రాజెక్ట్ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయడం హాస్యాస్పదం అని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు కొలుపుల అమరేందర్ తెలిపారు. భువనగిరిలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రెస్‌మీట్ మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ అమరేందర్ గౌడ్ జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు కొలుపుల అమరేందర్ మాట్లాడారు. తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ వద్ద గత కెసిఆర్ ప్రభుత్వ హాయంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కెనాల్ వద్దకు వెళ్లి నీటిని విడుదల చేస్తూ భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ రెడ్డి మేమే పనులు పూర్తిచేసి భువనగిరి చెరువులోకి నీటిని తీసుకువస్తున్నామని చెప్పడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎ.వి.కిరణ్, మాజీ జెడ్పీటిసి సుబ్బూరు బీరు మల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రాకల శ్రీనివాస్, అబ్బగాని వెంకట్ గౌడ్, సందెల సుధాకర్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కస్తూరి పాండు, కంచి మల్లయ్య, సింగిరెడ్డి నర్సిరెడ్డి, ఇట్టబోయిన గోపాల్, తాడెం రాజశేఖర్, యండి ఇక్బల్ చౌదరి, యండి ఖాజం, పెంట నితీష్, బాతుక అశోక్, నాగులు, నాగారం సూరజ్ పాల్గొన్నారు.

## మెగాసిటీ గ్యాస్ కార్మికుల నిరవధిక సమ్మె

### వేతనాల పెంపుదల కోరుతూ సమ్మెలో ఉద్యోగ, కార్మికులు

**ప్రజాపక్షం/వలిగొండ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామపంచాయతీ పరిధిలో గల మెగా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కార్మికులు జీతాలు పెంపుదలను కోరుతూ కంపెనీ ముందు గురువారం నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఉద్యోగ కార్మికులుగా పనిచేస్తున్నామని సంవత్సరానికి పది శాతం పెంచుతామని హామీ ఇచ్చిన కంపెనీ యజమాన్యం గత నాలుగు సంవత్సరాల నుంచి పెంచకపోవడంతో మా కార్మికుల కుటుంబ పోషణ భారంగా మారి నానా ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు పెంచడంతో పాటు పి.ఎఫ్. ఇఎస్ఐ కార్డులు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ మెగా సిటీ గ్యాస్ కంపెనీ ఉద్యోగ కార్మికుల నిరవధిక దీక్షలో సుమారు 150 మంది ఉద్యోగ కార్మికులు నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పట్టణ నూతన కమిటీ నియామకం



**ప్రజాపక్షం/భూ-ధాన్ పోచంపల్లి :** పోచంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షులుగా వనం వెంకటేశం, వంగూరి పాండు, మునుకుంట్ల చంద్రమౌళిగౌడ్, ప్రధాన కార్యదర్శిగా గుణిగంటి వెంకటేశం గౌడ్, కోశాధికారిగా మోటే రాజు, కార్యదర్శులుగా కుక్క కుమార్, బిజిలి కుమార్, పెండెం కైలాసము, ఏనుగు మల్లారెడ్డి, సామల రాజిరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, కీర్తి సంజీవ, రుద్ర సూర్యప్రకాష్, తాటి నరసింహ, కొండమడుగు భీమయ్య, సహాయ కార్యదర్శులుగా కడవేరు హనుమంతు, తడక వెంకటేశం, తంగళ్ళ మల్లేష్, ఎస్‌డి.ఎజాస్, ఇటమోయిన పాండు, వేముల నరేష్, జక్కి యాదగిరి, మద్ది గోవర్ధన్ రెడ్డి, సభ్యులుగా ఆటిపాముల ధర్మేంద్ర, తాటి ప్రభాకర్, మసనం ప్రసాద్, కూరపాటి వెంకటేశం, మూషం శ్రీనివాస్, మోడెం అశోక్, కప్పల జంగయ్య, బడుగు యాదగిరి, కొమ్ము సందీప్, గర్దాస్ నరేష్ లను నియమించినట్లు తెలిపారు.



## రజకులకు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుంది

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మానవమనుగడలో అత్యంత కీలకమైన వృత్తిని కొనసాగిస్తూ, దిన దినం ఎలాంటి అభివృద్ధికి నోచుకోక ముందుకు సాగుతున్న రజకుల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని బిసి ఫైనాన్స్ కమిషన్ చైర్‌పర్సన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. రజకుల ఉపాధి కల్పన వృత్తి శిక్షణ ఆధునీకరణకు హైదరాబాద్‌లోని సుందరయ్య కళావిజ్ఞాన కేంద్రంలో ఆశయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన రజక వృత్తిదారుల సంఘం సమావేశంలో వారుపాల్గొని మాట్లాడుతూ మట్టిలో బట్టలను ఉతికే డిటర్జెంట్ ఉందని కనిపెట్టిన వృత్తి రజకవృత్తి అని అన్నారు. ఈ సందర్భంగా రజసంఘం నాయకులు పలువురు మాట్లాడుతూ సమాజంలో రజకుల అన్ని విధాలా అభివృద్ధితో పాటు, గౌరవం దక్కేలా ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలక్ష్మి , రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, మాదాపురం గ్రామం ధన్సిరాం యాదగిరి, వివిధ రజక సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



## ముక్కోటి ఏకాదశికి స్వర్ణగిరి ముస్తాబు

### ఆలయ నిర్వాహకుడు మానేపల్లి మురళీకృష్ణ

**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరిలోని మానేపల్లి హిల్స్‌పై నిర్మించిన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి క్షేత్రం ముక్కోటి ఏకాదశి పర్వదినానికి ముస్తాబయింది. శుక్రవారం నుండి ప్రారంభమయ్యే వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించేందుకు స్వర్ణగిరి ఆలయంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేసినట్లుగా ఆలయ నిర్వాహకులు మానేపల్లి మురళీకృష్ణ, మానేపల్లి గోపికృష్ణలు తెలిపారు. గురువారం వారు స్వర్ణగిరి ఆలయ అర్చకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ ఊపిరి ఉన్నంతవరకు స్వామివారి సేవలోనే తరిస్తామని అన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుడు కొలువైన మానేపల్లి హిల్స్, స్వర్ణగిరి క్షేత్రంలో ఉత్తర ద్వారం ద్వారా జరిగే దర్శనాలకు సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ స్వామివారి దర్శనం కల్పించేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. ఈనెల 10 నుంచి 19 వరకు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే పదిలక్షల మందికి ఉత్తర ద్వారదర్శనం కల్పించేలా ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. మరోవైపు ప్రధాన ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలను ఆలయ నిర్వాహకులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. స్వర్ణగిరికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక శోభ కలిగేలా ఆలయ మాఢ వీధుల్లో రంగవల్లులు, బారికేడ్లు, తోరణాలు, దేవతామూర్తుల ప్రతిమలు ఏర్పాటు చేస్తోంది. సంబంధించిన నిపుణులతో ప్రత్యేకంగా విద్యుత్, పుష్పాలంకరణ ఏర్పాట్లు చేశారు. ఈ ఉత్సవంలో భాగంగా వేకువజామున 4.30 గంటలకు ఉత్తర ద్వారాన్ని తెరుస్తామని ఆలయ నిర్మాణ నిర్వాహకులు మానేపల్లి మురళీకృష్ణ వెల్లడించారు. ఈ సంవత్సరం వైకుంఠ ఏకాదశి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ఉదయం 3.30 నుండి 4.30 వరకు శ్రీవారిని పల్లకి సేవలో తీసుకొచ్చిన అనంతరం భక్తులకు దర్శనం చేసుకునేలా అవకాశం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఇలా ఈనెల 19వ తేదీ వరకు ఉత్సవ రోజుల్లో ప్రతిరోజూ ఉదయం ఐదు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం చేసుకుని ఆధ్యాత్మికంగా ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వైకుంఠ ఏకాదశి రోజున ఆలయాన్ని వివిధ రకాల పూలతో అలంకరించడంతో పాటు ప్రత్యేక విద్యుద్దీపాలంకరణ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని భక్తులు సర్ణగిరి దేవాయలంలో వేంజేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని తరించాలని ఆలయ నిర్వాహకులు మానేపల్లి మురళీకృష్ణ, గోపికృష్ణలు పిలుపునిచ్చారు.

# రెడ్డి సంక్షేమ సంఘం సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలి

## ఎంపీ రఘువీర్‌రెడ్డి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** సమాజంలో నిరుపేదలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి రెడ్డి సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ముందుగా సంఘం ఆధ్వర్యంలో ఎంపీ, ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ రెడ్డి సంక్షేమ సంఘం గత ఏడేండ్లుగా ఎంతో మంది పేదలకు అండగా నిలుస్తుందని, పేద విద్యార్ధులకు స్కాలర్‌షిప్స్ అందించి వారి అభివృద్ధికి సహాయ, సహకారాలు అందిస్తుందన్నారు. ముమ్మందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను చేపట్టాలన్నారు. రెడ్డి సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కంచర్ల అనంత రెడ్డి, అనుముల మధుసూదన్‌రెడ్డి, శాగా జలంధర్ రెడ్డి, వంగాల నిరంజన్‌రెడ్డి, గంటా సంతోష్‌రెడ్డి, పాపా చెన్నారెడ్డి, మన్నెం బుచ్చిరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, నరేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేత



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** మిర్యాలగూడ మున్సిపల్ మెప్మా రిసోర్స్ పర్స న్లకు సీఏ వి.సత్యనారాయణ అండ్ కంపెనీ సీఏల ఆధ్వర్యంలో గురువారం స్థానిక కళాభారతి మినీ ఆడిటోరియం ఆవరణలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ బహుమతులు అందచేసి మాట్లాడారు. పట్టణ పేదరిక నిర్మూలనలో ఆర్పీలు సమర్ధవంతంగా పనిచేయాలన్నారు.మున్సిపల్ కమీషనర్ ఎండి.యూ సుఫ్, నిర్వాహకులు సత్యనారాయణ, ఆర్పీలు జాజుల చంద్రకళ, సరిత, ఝాన్సీ, వినోద, ప్రసన్న,పద్మ, నాగమణి, రాజేశ్వరి, పాల్గొన్నారు.

# మునుగోడులో చెలరేగిన దొంగలు

(మొదటిపేజీ తరువాయి)

వెండి కొంత నగదును ఆరు బయట ఉన్న ఒక ద్విచక్ర వాహనం దొంగలు ఎత్తుకెళ్లారు ఇది గమనించిన కుటుంబ సభ్యులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు విషయం తెలుసుకున్న నల్గొండ డి.ఎస్.పి శివరాంరెడ్డి చండూర్ సీఐ ఏ వెంకటయ్య ఆధ్వర్యంలో దొంగతనాలు జరిగిన ఇండ్లను పోలీసులు క్లుస్ టీమ్, డాగ్ స్కాడ్ సహాయంతో వివరాలను సేకరించారు దాంతోపాటు సిసి కెమెరా ఫుటేజ్ లను పరిశీలిస్తున్నారు నల్గొండ డిఎస్పి శివరామిరెడ్డి ఆధ్వర్యంలో దొంగలను పట్టుకుని ఎందుకు పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి దొంగల కోసం గాలిస్తున్నట్లు మునుగోడు ఎస్సై ఇరుగు రవి తెలిపారు.

# టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించడం అభినందనీయం




**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభాపాటవాలను వెలికి తీసి ప్రోత్సహించడానికి తలక్పతినాయక్ మెమోరియల్, సమగ్ర భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించడం అభినందనీయమని ఎంఈవోలు బాలు, బాలాజీనాయక్, లక్ష్మణ్‌నాయక్, రవిలు పేర్కొన్నారు. గురువారం లక్పతినాయక్ కుటుంబసభ్యులు పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే టాలెంట్ టెస్ట్ గోడ పత్రికను స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విడుదల చేసి వారు మాట్లాడారు. సుదీర్ఘకాలంగా సామాజిక స్పృహతో ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసిన లక్పతినాయక్ లేనిలోటు తీర్చలేనిదన్నారు. విషయ నిపుణులచే పదవ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారని, ఉన్నత విద్యకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యకర్మంలో ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, టీజీయుఎస్ జిల్లా అధ్యక్షుడు కొర్ర కృష్ణకాంత్‌నాయక్, ఫౌండేషన్ కన్వీనర్ పానుగోతు గోపినాద్, సమగ్ర భారత్ ట్రస్ట్ కన్వీనర్ అజయ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి సంబురాలు



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** పట్టణంలోని శ్రీసరస్వతి శిశుమందిరంలో గురువారం ఘనంగా సంక్రాంతి సంబురాలను నిర్వహించారు. చిన్నారులు రంగులతో కూడిన ముగ్గులను వేయడంతోపాటు భోగి మంటలను వేసి హరిదాసు కీర్తనలు విచిత్ర వేషధారాణలతో సంక్రాంతి సంబురాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు చెన్నూరు రవికుమార్ మాట్లాడుతూ తెలుగువారి ముఖ్య పండుగల్లో సంక్రాంతి పర్వదినం ప్రత్యేకమైనదని, మన సంస్కృతి, సాంప్రదాయాలను తెలియచేసే గొప్ప పండుగ సంక్రాంతి అని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పిట్టల రాములు, నాగమణి, స్వాతి, మానస, రేణుక, జయశ్రీ,భవాని పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆకస్మిక తనిఖీ



(మొదటిపేజీ తరువాయి)

రాగా, సాధ్యమైనంత త్వరగా ఖాళీలన్నింటిని భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రసవమైన తర్వాత మొదటి కాన్పుల కేసుల విషయంలో పూర్తి జాగ్రత్తగా చూసుకోవాలని, ప్రసవం తర్వాత సైతం డాక్టర్లు ఫాలో చేయాలని చెప్పారు.అనంతరం జిల్లా కలెక్టర్ గిరిజన బాలర వసతి గృహాన్ని తనిఖీ చేయగా వార్డెన్ అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆ తర్వాత కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించి 7 వ తరగతి విద్యార్థులతో సైన్స్ పై ప్రశ్నలు, జవాబులను అడిగారు. వివిధ రకాల వైరస్ లు, బ్యాక్టీరియాల గురించి అడిగారు. వైరస్ లు రావడానికి గల కారణాలు, రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వైరస్లు సోకిన తర్వాత చికిత్సలు, తదితర అంశాలపై పిల్లలకు బోధించారు.జిల్లా కలెక్టర్ వెంట చండూరు అర్‌డిఓ శ్రీదేవి, సిహెచ్ సి హాస్పిటల్ సూపరింటెండెంట్,అధికారులు ఉన్నారు .

# బస్టాండ్‌ను విస్తరించాలి

## బీసీ సంఘం నాయకులు వినతి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** మిర్యాలగూడ బస్టాండ్‌ను విస్తరణ చేయడంతో పాటు డిపోను మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలంలో నిర్మించాలని ఆర్టీసీ డీఎం రామ్మోహన్‌రెడ్డికి గురువారం బీసీ సంఘం నాయకులు వినతిపత్రం అందచేసి మాట్లాడారు. మిర్యాలగూడ జనాబా 50వేలు ఉన్నప్పు డు అదే బస్టాండ్ ఆరు లక్షల జనాభాకు అదే బస్టాండ్ ఉందని కావునా బస్టాండ్ ముందు ఉన్న సాగర్ రోడ్డులోని అనిన రకాల షాపులు, కూరగాలయ మార్కెట్, బట్టల షాపులు అన్ని కూడా ఇక్కడే ఉండడంతో ట్రాఫిక్ పెరుగుతు ందని అన్నారు. మిర్యాలగూడ బస్ డిపోను జిల్లా స్థాయిలో పెద్దగా విస్తరిం పచేసి, మిర్యాలగూడ చుట్టు ఉన్న ప్రభుత్వ భూములకు తరలించారని, సూర్యాపేటలో ఉన్నట్లు ఒక హైటెక్ బస్టాండ్‌ను నిర్మిచంఆలన్నారు. కార్యక్ర మంలో బీసీ సంఘం నాయకులు చేగొండి మురళీయాదవ్, దాస రాజుజయ రాజు, సత్యప్రకాశ్, సురేష్‌యాదవ్, సత్యనారాయణ, ఆశిష్, కిరణ్, సంతోష్ పాల్గొన్నారు.

# సంచార చేపల విక్రయ వాహనం ప్రారంభం



**ప్రజాపక్షం/డిండి :** శ్రీనిధి, మత్స్యశాఖ ద్వారా సబ్సిడిపై సంచార చేపల విక్రయ వాహనాన్ని గురువారం నల్గొండ ఎంపి రఘువీర్‌రెడ్డి, దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్‌లు ప్రారంభించి లబ్దిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో డిఆర్డివో పిడి శేఖర్‌రెడ్డి, డిఎఫ్‌వో చరిత, బెనర్జీ, మండల సమాఖ్య అధ్యక్షురాలు వెంకటమ్మ, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, మండల అధ్యక్షులు రాజేష్‌రెడ్డి, తహశీల్దార్ ఆంజనేయులు, ఎంపిడివో వెంకన్న, ఏపివో పురుషోత్తం, సిసిలు లక్ష్మయ్య, ఆంజనేయులు, మల్లేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### అనర్హులకు సంక్షేమ పథకాలు..

### అధికారులపై మత్స్యకారుల అగ్రహం

డిండి మండల కేంద్రానికి సంబంధించిన శ్రీనిధి, మత్స్యశాఖ ద్వారా సబ్సిడిపై చేపల సంచార విక్రయ వాహనం డిండిలో 500 మత్స్యకార కుటుంబాలు ఉన్నప్పటికి ఎవరికి సమాచారం అందించకుండా కేవలం షర్పులో పనిచేస్తున్న వివోఏ నే సబ్సిడి వాహనాన్ని పొందడం గురువారం ఎంపి రఘువీర్‌రెడ్డి, ఎంఎల్ఏ బాలునాయక్ చేతుల మీదుగా వాహనాన్ని ప్రారంభించారు. ఇదిలా ఉండగా డిండి గ్రామానికి చెందిన ఒక వివోఏపై డిండి మత్స్యకారులు మండిపడ్డారు. ఎవరికి సమాచారం లేకుండా గతంలో లబ్ధిపొందిన వ్యక్తులకే మరల ప్రభుత్వ పథకాలు అందజేయడం కేవలం అధికారుల నిర్లక్ష్యమే అని మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేశారు.


# మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం




**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** సావిత్రి బాయి పూలే జయంతి వారోత్సవాలలో భాగంగా గురువారం టిఎస్‌యూటిఎఫ్ కొండమల్లేపల్లి శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మహిళా ఉపాధ్యాయులందరిని స్థానిక జెడ్పిహెచ్ఎస్ నందు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఆర్. నాగేశ్వర్‌రావు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్‌చారిలు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే స్త్రీ విద్య కోసం చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షులు సంజీవ, మండల కార్యదర్శి జి. చిన ముత్యాలు, మండల ఇంచార్జీ ఎస్. భానుప్రకాశ్, సినియర్ నాయకులు జనార్ధన్‌రెడ్డి, గోవర్ధన్ రావు, శ్రీదేవి, శోభారాణి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్‌పిఎస్ అధికార ప్రతినిధిగా సీతయ్య

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** ఎంఆర్‌పిఎస్ దేవరకొండ అధికార ప్రతినిధిగా మండల పరిధిలోని దోనియాల గ్రామానికి చెందిన అందుగుల సీతయ్యను ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ముదిగొండ ఎల్లేష్ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకులు కంబాల పల్లి వెంకటయ్య, రాష్ట్ర నాయకులు సహదేవుడు, గిరిలకు కృతజ్ఞతలు తెలిపారు. దేవరకొండ నియోజకవర్గ పరిధిలో మాదిగల అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని ఆయన అన్నారు.



# గోదావరి జలాలతో జిల్లాను సస్యశ్యామలం చేస్తాం



-రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత
-సొసైటీ భవనం, గోదాంను ప్రారంభించిన మంత్రి తుమ్మల



**ప్రజాపక్షం/తల్లాడ :** గోదావరి జలాలతో ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే దిశగా సీతారామ ఎత్తిపోతల పథకం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గురువారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎంఎల్ఏ మట్టా రాగమయి దయానంద్‌తో కలిసి తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో నాబార్డు నిధులతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయ భవనం, గోదాంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ తల్లాడ మండలంతో తనకు చాలా ఏళ్లుగా అనుబంధం ఉందని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రాధాన్యతగా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి తెలిపారు. సాగర్‌పై లిఫ్టులు పెట్టి చివరి భూముల వరకు సాగునీటిని తీసుకు వచ్చామని, చెక్‌డ్యాంలు నిర్మించామని తన చిరకాల కోరిక అయిన గోదావరి జలాలు కూడా రైతుల పొలాలకు త్వరలో రాబోతున్నాయని మంత్రి తెలిపారు. గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు రావాలని తాను ఆకాంక్షించానని, కృష్ణా జలాలు రాని పరిస్థితిలో కూడా గోదావరి నీటితో ఖమ్మంజిల్లాకు సాగు నీరు అందాలని, ఈ ప్రాంతం పచ్చగా ఉండాలని సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి నీటిని తీసుకు వస్తున్నామన్నారు. రాబోయే కాలంలో కృష్ణాజలాలు రావడం ఆలస్యమైన గోదావరి నీటితో రైతులకు సకాలంలో సాగునీటిని అందిస్తామని మంత్రి తెలిపారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని 10 నియోజక వర్గాల పరిధిలో సాగునీటికి సంపూర్ణ భరోసా అందించేలా సీతారామ ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయన్నారు. రాబోయే సంవత్సరానికి సత్తుపల్లి, వైరా నియోజక వర్గాలకు గోదావరి జలాలు చేరుతాయని మంత్రి తెలిపారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ మొదటి సంవత్సరంలో రెండు లక్షల వరకు రుణాలు ఉన్న రైతుల ఖాతాల్లో రుణమాఫీ నిధులు జమ చేశామన్నారు. సొసైటీల ద్వారా రుణాలు తీసుకుని మాఫీ కానీ అర్హులైన రైతులు ఉంటే వివరాలు అందించాలని వారికి కూడా రుణమాఫీ చేస్తామని తెలిపారు. రైతును ఆదుకోవాలనే ఉద్దేశంతో రూ. 12వేల రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. వివిధ కారణాలతో రైతు మరణిస్తే ఆ కుటుంబానికి వారం రోజుల్లో ఐదు లక్షలు చేరేవిధంగా రైతు బీమా పథకాన్ని కొనసాగిస్తున్నామన్నారు. రాబోయే ఖరీఫ్ నుంచి ప్రతి పంటకు బీమా పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. దిగుమతి తగ్గితే, పంట రాని పక్షంలో ఆలోటును రైతు బీమా కంపెనీల ద్వారా భర్తీ చేసేవిధంగా పంట బీమా పథకాన్ని రూపొందిస్తున్నామన్నారు. రైతులు వరి పంట మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టిసారించాలని ఆయిల్ పాం, జాజి, వక్క వంటి పంటలను సాగు చేయాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను పెంచేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని రైతులకు, పరిపాలన పరంగా వెసులుబాటు ఉండే విధంగా నూతన సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. సత్తుపల్లి ఎంఎల్ఏ రాగమయి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే పరమావధిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో వ్యవసాయ శాఖ పనిచేస్తుందని ఆమె తెలిపారు. రెండు లక్షల వరకు రైతుల రుణమాఫీ ప్రక్రియ పూర్తయిందని సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ రైతులకు త్వరలో మాఫీ అవుతుందని ఆమె తెలిపారు. వరి పంటకు మద్దతు ధరతో పాటు సన్న రకం ధాన్యానికి రూ. 500 బోనస్ అందించడం పట్ల రైతులు సంతోషంగా ఉన్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, డిసిఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జిల్లా సహకార అధికారి గంగాధర్, డిసిసిబి సిఈవో వెంకట ఆదిత్య, సొసైటీ ఛైర్మన్ తూము వీరభద్రరావు, డైరెక్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మహా గర్జనను జయప్రదం చేయాలి



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:ఈనెల 19న హైదరాబాదులో జరిగే మాదిగల మహా గర్జన సభను జయప్రదం చేయాలని పోచంపల్లి మండల ఎంఆర్పిఎస్ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి వడ్డేపల్లి యాదగిరి ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన జిల్లా అధ్యక్షులు మహేష్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు వెంటనే చేపట్టాలని,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయహస్తం పేరున 12 లక్షల రూపాయలను ఇస్తామని చెప్పిన పథకాన్ని వెంటనే అమలు చేయాలని అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాదిగల హక్కులను సాధించుకోవాలంటే ఐక్యమత్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లగారి నరసింహ, పెద్దల ముత్యాలు, మీసాల బాలయ్య, కరగల్ల బాల నరసింహ, గురువు బాలయ్య, సోమయ్య, రత్నం, పోతగల్ల మల్లేష్, సుభాష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జయంతి



**ప్రజాపక్షం/భువనగిరి:** యాదాద్రి భువనగిరి జిల్లా ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో భారతదేశ మొట్ట మొదటి ముస్లిం, మహిళా ఉపాధ్యాయురాలు మరియు సావిత్రి బాయ్ పూలే సహచరురాలు ఫాతిమా షేఖ్ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహం వద్ద వారి చిత్ర పటానికి, పూలతో ఘన నివాళులుర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, యాదాద్రి జిల్లా ముస్లిం జేఏసీ నాయకులు ఎండీ ఇంతియాజ్ మాట్లాడుతూ భారతదేశంలో బాలికల విద్య కొరకు, పాటుపడిన మహిళ ఫాతిమా షైక్ అని నాడు సావిత్రి బాయ్ పూలేకు తన సొంత అన్న షైక్ ఉస్మాన్ ఇంట్లో బాలికల పాఠశాలను స్థాపించడం కొరకు ప్రదేశాన్ని ఇచ్చారని తెలిపారు. మైనారిటీ గురుకులాలలో అధికారికంగా జయంతిని జరిపే విధంగా ఆదేశాలు జారీచేసిన ముఖ్యమంత్రి కి మైనారిటీ చైర్మన్ ఫహీం ఖురేషి భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, భువనగిరి ముస్లిం జేఏసీ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ముస్లిం జేఏసీ నాయకులు ఎండీ అతహర్ షరీఫ్, జావీద్ ఖాద్రి, సిరాజ్ ఆబేద్ అలీ, అమిర్ అలీ హమీద్ పాషా, సిరాజ్ నేహాల్, అమానత్ అలీహఫీజ్, లతీఫ్, నేహాల్, అప్పు నాయకులు ఈరపాక నర్సింహ శివలింగం, వడిచర్ల కృష్ణ, కొడారి వెంకటేష్, కొత్త బాల్ రాజ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీ పాఠశాల టీఎల్ఎం సౌత్ ఇండియాకు ఎంపిక



**ప్రజాపక్షం/మణుగూరు:** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో జరిగిన రాష్ట్ర స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో మణుగూరు జెడ్పి కో ఎడ్యుకేషన్ పాఠశాలకు చెందిన బయో సైన్స్ ఉపాధ్యాయుడు కె పరమయ్య ప్రదర్శించిన నమూనా సౌత్ ఇండియాకు ఎంపికైంది. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే అనిరుద్ధి, జిల్లా కలెక్టర్ విజయేందర్ బోయిల చేతుల మీదుగా జ్ఞాపికను అందుకున్నారు. ఈ ప్రదర నకు 33జిల్లాల నుండి 48 నమూనాలు ప్రదర్శించగా, పరమయ్య తయారు చేసిన టిఎల్ఎం నమూనా తృతీయ స్థానంలో నిలిచి పాండిచ్చేరిలో జరిగే సౌత్ ఇండియా ప్రదర్శనకు ఎంపికైంది. సౌత్ ఇండియాకు ఎంపికైన టీఎల్ఎం నమూనాను తయారు చేసిన ఉపాధ్యాయుడు పరమయ్యను జిల్లా సైనర్స్ అధికారి చలపతిరావు, కో ఆర్డినేటర్ సంపత్, మణుగూరు ఎంఈఓ స్వర్ణజ్యోతి, జెడ్పి కో ఎడ్యుకేషన్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగశ్రీ, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

# పలువురిని పరామర్శించిన లింగాల



**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణ పరిధిలోని జిలుగుమాడు గ్రామంలో పలు కుటుంబాలను గురువారం మాజీ జెడ్పిచైర్మన్, మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజు పరామర్శించారు. ముందుగా వీరంశెట్టి సీతారామయ్య సతీమణి అస్వస్థతో ఉండటంతో వారిని పరామర్శించారు. అనంతరం యన్నం కోటేశ్వరరావు తండ్రి యన్నం వెంకట్రావు అస్వస్థతో ఉండడంతో వారిని పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్నం కృష్ణకుమారి అస్వస్థతతో ఉండటంతో వారిని పరామర్శించారు. ముక్కు కొండా చెయ్యి ఇటీవల విరుగగా వారిని పరామర్శించారు. ఈకార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు, యన్నంశెట్టి అప్పారావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్‌రెడ్డి, నాయకులు ఉమామహేశ్వరరెడ్డి, ఆళ్ల నాగబాబు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైకేర్ ఉచిత వైద్య సేవలు అభినందనీయం



**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు హైకేర్ హాస్పటల్ వారు ఉచిత వైద్య సేవలు అందించటం అభినందనీయమని ఎంఇఓ వై.ప్రభాకర్ పేర్కొన్నారు. గురువారంమాటూరు ఉన్నత పాఠశాలో హెచ్ఎం చెరుపల్లి శ్రీహరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హైకేర్ హాస్పటల్ నిర్వాహకులు డాక్టర్ జంగా నవీన్‌రెడ్డి సేవా ధృక్పథంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించటం గొప్పవ విషయమన్నారు. అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీ నిర్వహించిన డిఇఓ నారాయణ



**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం) :** మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలతో పాటు, కూరెల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యా అధికారి సత్యనారాయణ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం వరకు విద్యార్థుల సంఖ్య పెరిగేలా ప్రయత్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ఎస్ఓ పద్మ, కూరెళ్ళ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడికి దాతల సహకారం అభినందనీయం



**ప్రజాపక్షం/మోటకొండూర్:** అంగన్‌వాడి కేంద్రాలకు దాతల సహకారం అవసరమని అంగన్‌వాడి టీచర్లు శోభ అన్నారు. ఆమె మోటకొండూర్ మండలంలోని చాడ అంగన్‌వాడి 1,2 కేంద్రాల్లో మంతిని నాగరాజు, గుర్రాల రమేష్‌లు అంగన్‌వాడి పిల్లల కోసం రెండు ఫ్యాన్‌లు, వాటర్ బాటిల్లు, బుట్టలు, కార్పెట్‌లు పంపిణి చేయడం హర్శించదగ్గ విషయం అన్నారు. దాతలు గతంలో ఇదే అంగన్‌వాడి కేంద్రాల్లో ఓనమాలు దిద్ది ప్రస్తుతం ఉన్నత శిఖరాలు అధిరోహించి ఓనమాలుదిద్దిన అంగన్‌వాడి కేంద్రాలకు గుర్తుగా సహకారం అందించడం అభినందనీయమని కొనయాడారు. ఈ సందర్భంగా దాతలు నాగరాజు, రమేష్‌లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, తల్లులు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.